# స్థానిక రెయిన్ బో ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యాయత్నం



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 18**

పల్నాడు జిల్లా నరసరావుపేట లో సోమవారం నాడు స్థానిక రెయిన్ బో ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై స్పందించిన ఆయన భార్య సమాచారం ప్రకారం, లీజు అగ్రిమెంట్ వివాదం కారణంగా తన భర్త కొన్ని రోజులుగా తీవ్ర మనస్తాపానికి గురయ్యారు అని చెప్పారు. ఈ క్రమంలో ఆయన ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నరన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. టీడీపీ ముఖ్య నేతలు కొందరు తన భర్తను నిరంతరం వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వేధింపులు భరించలేకే తన భర్త ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం తన భర్త స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు అని ఆమె అన్నారు. వైద్యులు చెప్పిన ప్రకారం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇది ఎలాగుండగా, మరోవైపు, స్కూల్ లీజు గడువు ముగిసిన తర్వాత కూడా ఖాళీ చేయలేదని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చిరంజీవి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం..

## బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్..







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 18**

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం... చెయ్యి చెయ్యి కలుపుదాం ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా బాపట్ల పట్టణ ఏరియా హాస్పిటల్ నందు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, హాస్పిటల్ సూపరెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి.. చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు... మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాపట్ల ఏరియా హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని ఆగస్టు 22 వరకు ఏదో ఒక ప్రాంతంలో మొక్కలు నాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని బాపట్ల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్, స్థాపించి ఎంతో మందికి రక్తదానం నేత్రదానం, రెండు తెలుగు రాష్ట్రాలు కు విపత్తుల సమయంలో చేయూతను మెగా ఫ్యామిలీ అందిస్తుందని అనేక సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని, ఆయన సేవలను కొనియాడారు. మెగాస్టార్ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి.. సానిటేషన్ సూపర్వైజర్ రాజశేఖర్ రావు, విష్ణు మొలకల చంద్రమోహన్, చిరంజీవి యువత జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

*–కమిషనర్ పులి శ్రీనివాసులు*





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.18.**

సోమవారం గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్, రవీంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు, త్రాగునీటి కుళాయి కనెక్షన్ల వంటి మౌలిక వసతుల కల్పనకు ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు తప్పనిసరిగా లెవల్స్ ఉండేలా, నాణ్యత పాటించేలా పర్యవేక్షణ చేయాలని, తమ పరిశీలనలో లోపాలు గుర్తిస్తే సంబందిత అధికారులు, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ప్రస్తుతం కృష్ణా నదికి వరద నీరు వస్తున్నందున నగరంలో ప్రజలు త్రాగునీటిని కాచి చల్లార్చి వాడుకోవాలని తెలియచేస్తూ, ప్రతి సచివాలయం పరిధిలో శ్యాంపిల్స్ తీయాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ చుట్టుపక్కల నివాసాలు పెరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి నివాసితులకు దోమలు, పురుగులతో ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారని, సదరు ఖాళీ స్థల యజమానులచే స్థలాన్ని శుభ్రం చేసుకునేలా తెలియచేయాలని, స్పందించని వాటికి జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం రవీంద్ర నగర్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, నిబందనల మేరకు నిర్మాణాలు జరిగేలా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనధికార, అక్రమ నిర్మాణాలను తొలిదశలోనే అడ్డుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరుతో బాపట్ల జిల్లా

# వాకర్స్ అసోసియేషన్ వినతి



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 18**

చీరాల–పేరాల ఉద్యమంలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్య కీలక పాత్ర పోషించారని, ఆయనకు చీరాలకు విడదీయరాని సంబంధం ఉందని వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ అన్నారు. ఈ నేపథ్యంలో, చీరాల ఎన్ ఆర్ అండ్ పి యం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడును కలిసి, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలని వినతిపత్రం అందజేశారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా

# తగు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 18:**

సోమవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్ని మండల తహసిల్దార్లు , ఎంపిఓలు,ఏ డి ఏ లతో, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా సమస్యలపై ఆయన రైతులను ఆరా తీశారు. ఒక ఎకరానికి డిఏపి, యూరియా ఎంత మోతాదులో అవసరమవుతుందో తగు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. షాపులలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డి ఏ పి,యూరియా సరఫరా పై ఆయన మార్క్ఫెడ్ అధికారులను, వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో డీఏపీ, యూరియా తగినంత అందుబాటులో ఉందని, డి ఏ పి, యూరియా కొరత ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రైతులు ముందుగానే అధిక మొత్తంలో వాటిని కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఏపి, యూరియా నిల్వలపై ఆయన అధికారులను ఆరా తీశారు. జిల్లాలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో ఉందని, ఎవరు ఆదుర్తపడాల్సిన పనిలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏ షాపు వారైనా ఎరువులను అధిక ధరలతో అమ్మిన వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన రైతులకు తెలిపారు. యూరియాను అన్ని సొసైటీలకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డి ఎం మార్క్ఫెడ్ కు సూచించారు. బుధవారం నుండి అన్ని రైతు సహాయ కేంద్రాలలో యూరియా పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. గ్రామాలలో విలేజ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి డిఏపి, యూరియా తగినంత ఉందని, వాటిని ముందస్తుగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని, డి ఏ పి వాడకం వలన భూములలో పాస్పేట్ ఎక్కువగా ఉందని, డి ఏ పి కి బదులుగా 20–20 వాడుకోవచ్చని రైతులకు తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. రైతు సహాయ కేంద్రాల నుండి ఎరువులు పంపిణీకి మ్యాపింగ్ పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలన్నారు. పిఎసిఎస్ లకు ఈ క్రాప్ రైతుల వివరాలను అందజేయాలన్నారు. వరద ప్రాంతాల్లోని రైతులకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని, వారికి ఎక్కువ యూరియాను సప్లై చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఏ ప్రాంతంలోనైనా ఎరువుల ధరలను అధికంగా అమ్మిన, వాటితో పాటు వేరే ఎరువులు కొనాలని ఒత్తిడి చేసిన సంబంధిత షాపు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కూడా బర్లీ పొగాకు సాగును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమైనదని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రైతులు బర్లీ పొగాకును అధిక సంఖ్యలో సాగు చేయడం వలన ఆ పొగాకును కొనేవారు లేక చాలా ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. బర్లీ పొగాకుకు మార్కెట్లో డిమాండ్ లేదని ఆయన అన్నారు. కొన్ని కంపెనీల దళారులు రైతులను తెలుపు, నలుపు బర్లీ పొగాకు సాగుకు ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. కంపెనీలు రైతులను మభ్యపెట్టే చర్యలను అణచివేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలలో, మండలాల్లో తహసీల్దారులు, ఎంపివోలు, ఏ డి ఏ లు ప్రైవేట్ కంపెనీ వాళ్లు రైతులతో అగ్రిమెంట్లు, పొగాకు విత్తనాల పంపిణీ, నర్సరీలలో పొగాకు నార్ల పెంపకం, నాట్లు వేయడం మొదలగు చర్యల వివరాలను సేకరించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఏ గ్రామంలోనైనా, మండలంలోనైనా పొగాకు సాగు చేసినట్లు తెలిసిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పొగాకు సాగుపై గ్రామాలలో విఏవోలు బీటా టామ్ టామ్ ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా మరియు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. జిల్లాలో రాబోవు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న మండల రెవెన్యూ అధికారులు ప్రజల సంరక్షణ కొరకు పోలీసు, రెవెన్యూ సిబ్బందితో వాచ్ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, వరద ముంపు ప్రాంత ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని అందుకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు ఎవరూ సెలవుపై వెళ్లే పరిస్థితి లేదన్నారు. విపత్తుల సమయంలో అధికారులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదాలు, మరణాలు సంభవించినప్పుడు అధికారులు వెంటనే స్పందించి, పోలీసు వారిచే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, మృతదేహాలకు పోస్టుమార్టం తదితర కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి సంబంధికులకు అందజేయాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి శ్యాంసన్, డిఎం మార్క్ఫెడ్ కరుణశ్రీ,, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, రైతు సంఘ సభ్యులు, నీటి సంఘ సభ్యులు, పిఎసిఎస్ లు,వీక్షణ సమావేశం ద్వారా చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, మండలతహసిల్దార్లు, ఎం ఏ ఓ లు, ఏ డి ఏ లు పాల్గొన్నారు.

## ప్రముఖ జర్నలిస్ట్ మనవడి పుట్టిన రోజు వేడుకలో విక్కుర్తి



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 18**

నాగాయలంక మండల ప్రముఖ సీనియర్ జర్నలిస్టు లేబాక నాగేశ్వరరావు మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాగాయలంక మండలంలోని రేమాలవారిపాలెం గ్రామంలోని గృహంలో సోమవారం లేబాక నాగేశ్వరరావు కుమారుడు లేబాక పవన్, స్వరూప దంపతుల కుమారుడు స్కంద (అంజి బాబు) మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. విక్కుర్తి శ్రీనివాస్ మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, చిన్నారి స్కందను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర,బర్మా శ్రీనివాసరావు , రేపల్లె ముసలయ్య, రేపల్లె ఈశ్వరరావు, బర్మా బుజ్జి, వి రాజా, హరికిరణ్ లతో పాటు పలువురు జర్నలిస్టులు, లేబాక నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## పేట పట్టణంలో వీవీఆర్ మోటార్స్ ను ప్రారంభించిన నియోజకవర్గ జనసేనపార్టీ యువనాయకులు మండలనేని చరణ్ తేజ






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18:**


పట్టణంలోని కళామందిర్ సెంటర్లో ఉన్న వీవీఆర్ మోటార్స్ షోరూమ్‌ను పేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీవీఆర్ మోటార్స్ చిలకలూరిపేట పట్టణ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహన కొనుగోలుదారులకు నాణ్యమైన ఉత్పత్తులను, ఉత్తమ సేవలను అందించాలని షోరూమ్ యాజమాన్యానికి సూచించారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ కమిటీ మరియు విభిన్న ప్రతిభావంతుల విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నియోజకవర్గ లీగల్ సెల్ కార్యవర్గాన్ని మరియు విభిన్న ప్రతిభావంతుల విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీ అధ్యక్షులుగా గంజినబోయిన శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ప్రత్తిపాటి వీరయ్యలను ఎన్నుకోవడం జరిగింది. అలాగే నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షులుగా బాణవత్ శివా నాయక్,ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి చిన్న అప్పయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, ఈపూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొనడం జరిగింది.









# వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే ఆనందబాబు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 18**

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరిచి, తద్వారా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ 5 కోట్ల 31 లక్షల వ్యవసాయ రుణాలను శాసనసభ్యులు ఆనందబాబు,జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ మక్కెన మల్లికార్జున రావులు రైతులకు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు.ఎమ్మెల్యే ఆనందబాబు బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు సకాలంలో అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా రైతులకు విత్తనాలు,ఎరువులు పురుగుమందులు సంఘంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఎటువంటి రాయితీలు అందలేదని,ధాన్యం అమ్ముకుని నెలల తరబడి పైకం కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని ఆయన విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆనందబాబు తెలిపారు.మరో ముఖ్య అతిథి జిల్లా బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సొసైటీలలో భట్టిప్రోలు సహకార సంఘం రైతులకు అందుబాటులో ఉండి రూ 120 కోట్ల మేర లావాదేవీలు జరిపి జిల్లాలో పేరుపొందినన్నారు. ప్రస్తుతం 86 మంది రైతులకు రూ 5 కోట్ల 31 లక్షల విలువ గలిగిన సిసి,మరియు పంట రుణాలు చె క్కులను అందించడం జరిగిందన్నారు. గతంలో నిస్వార్ధపరుడు, నిష్కలంకుడు,మాజీ ఎమ్మెల్యే మమ్మనేని వెంకటసుబ్బయ్య జి డి సి సి బ్యాంక్ చైర్మన్ గా ఉన్న సమయంలో జిల్లాలో సంఘాలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రుణాలు పొందిన ప్రతి రైతు సకాలంలో చెల్లించి తిరిగి మరల రుణాలను పొందేందుకు అర్హత సాధించాలన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు సకాలంలో రుణాలు గాని ఎరువులు, పురుగుమందులు అందించడంలో సొసైటీ పాలకవర్గం చర్యలు చేపట్టాలని ఆయన సొసైటీ చైర్మన్ రమేష్ కు సూచించారు. సభలో సహకార సంఘం చైర్పర్సన్ పరుచూరి రమేష్,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి లు రైతుల నుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వాకా ఆనంద శేషుబాబు, తహసిల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,జిల్లా బ్యాంక్ ఏజిఎం దొ ప్పలపూడి శ్రీనివాసరావు,బ్యాంకు మేనేజర్ సంపటి అరుణ,సంఘం సీఈవో వేములపల్లి శ్రీనివాస్,సంఘ డైరెక్టర్లు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.సభలో సంఘంలో సభ్యుడైన బొజ్జ ఏసుబాబు అనే రైతు,ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరైన రూ 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆనంద బాబు,మక్కెన మల్లిన మల్లికార్జునరావు లు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.

## ఉత్తమ పురస్కారాలు అందుకున్న మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, అర్.వో. సుబ్బారావులకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫానీ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, ఆర్ వో సుబ్బారావు లను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ మొహిద్దీన్, డి.ఈ.అబ్దుల్ రహీమ్, అర్ . ఐ. గిరి బాబు.మున్సిపల్ ఏఈ లు, ఆన్సరు, అల్తాఫ్, మనీ, అకౌంటెంట్స్, అవినాష్, ఆంజనేయులు, రాజేంద్ర, టిపిఎస్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రమణారావు, సునీతతో పాటు పలువురు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి, పట్టణంలో మెరుగైన పారిశుద్ధ్యానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కమిషనర్ శ్రీహరి బాబు చేసిన కృషికి గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం లభించిందని వారు కొనియాడారు.అదే విధముగా పురపాలక సంఘం యొక్క మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు ల అద్దె బకాయిలు వసూళ్లు కావచ్చు, మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఆస్తి పన్ను తదితర పన్ను వసూళ్లలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు జవాబు దారి తనంతో విధులు నిర్వర్తించి. పురపాలక సంఘం యొక్క ఆదాయం పెంచడంలో అర్. వో సుబ్బారావు చేసిన కృషికి గాను ప్రశంస పత్రం అందుకున్నందుకు వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో కూడా ఇదే విధముగా పురస్కారాలు అందుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి బాబు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తన ఒక్కడిది కాదని, మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ సిబ్బంది సమష్టి కృషి ఫలితమని అన్నారు. పురస్కారాలు ఉద్యోగ బాధ్యతలు పెంచుతాయి అర్. వో. పీ.సుబ్బారావు అర్ వో సుబ్బారావు మాట్లాడుతూ ముందుగా ఇక్కడ స్వేచ్ఛగా పని చేసే అవకాశం కల్పించిన మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గారికి.చేసిన పనినీ గుర్తించి పురస్కారానికి సిఫార్స్ చేసిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు గారికి. ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. పురస్కారాలు ఉద్యోగ బాధ్యతలను మరింతగా పెంచుతాయని అన్నారు. అందరి సహకారంతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని. శుభాకాంక్షలు తెలిపిన సహచర ఉద్యోగులకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన: ఎస్సై హరిబాబు





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 18**

చీరాల డివిజన్ శక్తి టీం ఎస్సై హరిబాబు అక్కయ్య పాలెం, కటారి వారి పాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్ననాటి నుండే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత జీవితంపై వాటి ప్రభావం గురించి వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం, వ్యక్తిగత హద్దులను ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు.

## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడు ది. రాచకొండ లక్ష్మయ్య



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.18**

దేశంలోనే అత్యధికంగా 4000/- వృద్ధాప్య పించన్లు ఇస్తున్నారు, దేశంలోనే అత్యధికంగా 20,000/- అన్నదాతలకు ఇస్తున్నారు, దేశంలోనే అత్యధికంగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 13,000/- తల్లికి వందనం ఇస్తున్నారు ఆలయాల్లో ధూపదీపవై వేద్యాలకు నెలకు 10 వేలు అర్చకులకు నెలకు 15 వేలు జీతం ఇమాం లకు 10 వేలు, మౌజన్లకు 5 వేలు జీతం పాస్టర్ లకు 5 వేలు అవే,కాకుండా.రాష్ట్రవ్యాప్తంగా 5 రూపాయలకే కడుపు నింపే 204 అన్నా క్యాంటీన్లు మత్స్యకారుల సేవలో 259 కోట్ల సాయం నాయీబ్రా హ్మణు లకు 25 వేలు చేనేతలకు 200 నుంచి 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు రాష్ట్రమంతా ఉచిత ప్రయాణం గుంతలు లేని రోడ్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఎస్సీ వర్గీకరణ ఆమోదించి క్యాబినెట్ నోట్ విడుదల చేయడంతో పాటు.మొన్న నిర్వహించిన మెగా డి.ఎస్.సి 16,347 టీచర్ పోస్ట్ లలో %ఖ్బు% వర్గీకరణ ఆధారంగా పోస్టుల విభజన ఇన్ని వెల్ఫేర్ యాక్టివిటీస్ తో పాటు.ఇప్పటివరకు 9 ఎస్ ఐ పి బి. ద్వారా ఆమోదించబడిన. 113 ప్రాజెక్టుల ద్వారా 5.94 లక్షల కోట్ల పెట్టుబడులు విశాఖకు ప్రఖ్యాత గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ ఐటీ సంస్థలు,ఉచిత ఇసుక విధానం ద్వారా ఉద్యోగ ఉపాధి రంగాలకు ఊపు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 వరకు ప్రభుత్వ సేవలు పౌరుల అరచేతిలో పేదరికం లేని సమాజం దిశగా పి4. కార్యక్రమం ఇవన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నమ్మి ప్రజలు ఇచ్చిన 164 సీట్లకు ప్రతిఫలంగా కేవలం ఒక్క ఏడాదిలో ఆవిష్కరించిన అద్భుతాలు దాదాపు ఇంకా 4 ఏళ్ళు ఉన్నాయి.రాజధాని అమరావతి రూపు దాల్చుకోవడంతో పాటు, పోలవరం పూర్తి కావడంతో పాటు, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ పూర్తి కావడంతో పాటు, డ్రోన్ హబ్, ఎలక్ట్రానిక్స్ హబ్, క్వాంటం వ్యాలీ, ఏ ఐ అండ్. రోబోటిక్స్ యూనివర్సిటీలు, జి సి సి.లు, డేటా సెంటర్లు ఇంకా ఎన్నో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ తో సాకారం కాబోతున్నాయి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ నాయకత్వం బలపడాలి


### నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్

### మేకావారిపాలెం పీఏసీఎస్ చైర్మన్ వంశీకృష్ణకు ఘన సన్మానం



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 18**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ నాయకత్వం బలపడాలి అని యువనాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. సోమవారం చల్లపల్లి మండలం పాగోలు శివారు మేకావారిపాలెంలో నూతన పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ నూతన చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, సభ్యులు వక్కలగడ్డ శివరామకృష్ణ, చిటికినేని శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణను మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్రతో సహా ఇంకా అనేక పోరాటాల్లో తమవెంట నడిచిన వంశీ రాజకీయాల్లోనే కాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తారని తెలిపారు. చిత్తశుద్ధితో సేవ చేసే వంశీలాంటి యువనాయకులు గ్రామాల్లో మరింతగా బయటకు వచ్చి గ్రామాల్లో యువనాయకత్వం పెరగాలని కోరారు. మేకావారిపాలెం పీఏసీఎస్ ను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ తోట శ్రీనివాసరావు, డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, షేక్ నబీఘోరీ, బండే రాఘవ, బుల్లా కిషోర్, పరిశే మౌళి, దాసి సీతారామరాజు, చల్లపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు నాదెళ్ల వెంకట నరసయ్య, బోలెం నాగమణి, మేకా వెంకటేశ్వరరావు, బోలెం రామారావు, బుల్లా కిషోర్, అడపా రవి, సొసైటీ సీఈఓ కోరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## ప్రజల వద్ద నుండి 86 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 18**

పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 86 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ కంచి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం వంటి విభిన్న సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకొని, తక్షణ చర్యలు చేపట్టి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలకు ఫిర్యాదులను రాయడానికి పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల కోసం భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ లక్ష్మీపతి, మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.18**

గుంటూరు నగరంలో శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ చేసిన క్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ట్రాఫిక్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ద్విచక్రవాహనం పై స్వయంగా ప్రయాణిస్తూ పట్టాభిపురము, గుజ్జనగుండ్ల, కోరిటిపాడు, బ్రాడిపేట, శ్యామల నగర్ రైల్వే గేట్, కంకరగుంట ఆర్‌యూబి, జేకేసి కాలేజీ రోడ్డు, ఐటీసీ వంటి ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించారు. ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉన్న విధానాన్ని గమనించి స్థానికులతో కూడా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని పశ్చిమ ట్రాఫిక్ సిఐ సింగయ్యకు సూచించారు. ముఖ్యమైన రోడ్డు జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించడంతో పాటు, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పనులు పూర్తయిన తర్వాత గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అప్పటివరకు ప్రజలు కొంత సహనం పాటించి, సహకరించాలని కోరుతున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను నిరంతరం మానిటరింగ్ చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.

## సొసైటీ చైర్మన్‌గా కొండలరావు ప్రమాణస్వీకారం





**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు18**

పొన్నలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఇప్పగుంట గ్రామానికి చెందిన ఉన్నం కొండలరావు సోమవారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు సభ్యులుగా చెరువుకొమ్మపాలెం చెందిన భూమిరెడ్డి ఎరుకల రెడ్డి, పొన్నలూరు కు చెందిన లింగంగుంట బ్రహ్మయ్య బాధ్యతలు చేపట్టారు. కొండలరావు మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ మండల అధ్యక్షుడు మండల ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు గుమ్మల్ల వెంకటరావు, మన్నెం రమణయ్య, రాఘవరెడ్డి, రమణారెడ్డి, కంటూ గోపి, ఉన్నం శ్రీనివాసరావు, పాతూరు కోటయ్య, వెంకటేశ్వర్లు, గుంటూరు సింగయ్య, పాతూరు కోటయ్య, అనుమోలు సుధాకర్, మధుబాబు, మాల్యాద్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి కృషి చేయాలి లంకబాబు

## అనుభవం సొసైటీకి ఎంతో మేలు చేస్తుంది

*నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్*





**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 18**

ఘనంగా లంకబాబు ప్రమాణ స్వీకారం ఘనంగా,సత్కరించిన మండలి, కనపర్తి, సీనియర్ రాజకీయవేత్త లంకబాబు అనుభవం సొసైటీ అభివృద్ధి కి ఎంతో మేలు చేస్తుంది అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పీఏసీఎస్ కార్యాలయంలో నూతన చైర్మన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), సభ్యులు తోట రాజారావు, సూదాని రమణ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న లంకబాబు లక్ష్మీపురం సొసైటీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం ఈ సంఘ పురోభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. లంకబాబు నాయకత్వంలో లక్ష్మీపురం సొసైటీ ద్వారా ఉత్తమ సేవలు లభిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి, లక్ష్మీపురం ఉప సర్పంచ్ దాసరి సురేష్, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, సొసైటీ సీఈఓలు తోట కృష్ణారావు, లంకపల్లి రమేష్, ఎస్ఎస్ చక్రపాణి, నాయకులు అంబటి శ్రీనివాసరావు, నల్లమోతు వీరయ్య, అడపా రవి, సూదాని నందగోపాల్, పీఏసీఎస్ అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత వెంకటేశ్వరరెడ్డిపై దాడి

## నరసరావుపేటలో బహిరంగంగా బయటపడ్డా వైసీపీ పార్టీ లోపల విభేదాలు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 18**

పల్నాడు జిల్లా నరసరావుపేట లో బహిరంగంగా బయటపడ్డా వైసీపీ పార్టీ లోపల విభేదాలు సోమవారం వెలుగులోకొచ్చాయి. రంగారెడ్డి పాలెంకి చెందిన వైసీపీ నేత వెంకటేశ్వరరెడ్డిపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు తనపై దాడి చేశారని వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. ఈ దాడిలో ఆయనకు గాయాలు కావడంతో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ – జగనన్న ఇళ్ల స్థలాలు, గ్రామంలో జరిగిన రోడ్ల నిర్మాణం విషయంలో గోపిరెడ్డి అనుచరులు రూ. 3 కోట్ల రూపాయలు అవినీతి చేశారని అయన ప్రశ్నించాను అని అన్నారు. అదే కారణంగా తనపై దాడి చేశారు అని చెప్పారు. దాడి ఘటనపై వెంకటేశ్వరరెడ్డి నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు అని అన్నారు. ఈ ఘటనపై స్థానికంగా రాజకీయ చర్చలు జరుగుతున్నాయి.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి -ఎస్పీ సతీష్ కుమార్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.18.**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఆదేశాల మేరకు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారంపై జిల్లా పోలీసు విభాగం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ – పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఉన్నతాధికారులు నేరుగా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వారికి ప్రత్యక్షంగా స్పందించారు. ఫిర్యాదుల స్వభావాన్ని అర్థం చేసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, ప్రతి ఫిర్యాదు పరిష్కారం పై తీసుకున్న చర్యల వివరాలను నిర్ణీత గడువులోపల జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), ఏ. హనుమంతు (ఏఆర్), సిసిఎస్. డీఎస్పీ శివాజీ రాజు , మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , పి జి ఆర్ ఎస్. సీఐ బిలాలుద్దీన్ , ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# అట్టహాసంగా ఘట్టమనేని లక్ష్మీ నరసింహం ప్రమాణ స్వీకారం



**వలేటివారిపాలెం పెన్ పవర్, ఆగస్టు 18**

పోకూరు పిఏసిఎస్ చైర్మన్ గా ఘట్టమనేని లక్ష్మీనరసింహం సోమవారం అట్ట హాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ తో పాటు సొసైటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని తనకు వచ్చేలా చేసిన కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ పోకూరు పిఏసిఎస్ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, సొసైటీ సభ్యులు బత్తిన కృష్ణమూర్తి, సాదం సుబ్బారావు, సింగమనేనిపల్లి సర్పంచి అతంటి వెంకటేశ్వర్లు, సోమినేని తిరుమలరావు, ఉన్నం రంగారావు, ప్రగడ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నరసింహ, చెంచురా మయ్య, రమణయ్య, సీతయ్య, రాములు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సీత రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర










**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ ఎగుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు ఆలయ పూజారులు గ్రామ పెద్దలు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అలాగే బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, సి ఎస్ పురం తహాశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు బొబ్బూరి రమేష్, టిడిపి యువ నాయకుడు మన్నేపల్లి కార్తీక్, అట్లూరి రామకృష్ణంరాజు,పునుగుపాటి రవికుమార్, జగన్నాథం లక్ష్మీ దేవి,తోట చిన్న,పోకల మాలాద్రి, కామనబోయిన వెంకటస్వామి, కె వెంకట కొండయ్య, నాగరాజు,తోట చిన్న, రేనాటి వెంకటేశ్వర్లు, ముప్పాళ్ళ విక్రంరాజు, రామిశెట్టి మాల్యాద్రి,మానం నాగేశ్వరరావు గ్రామ పెద్దలు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల చైర్మన్‌లను ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 18**

మండలంలోని ఉప్పలపాడు, మాదాల వారి పాలెం గ్రామాల సహకార సంఘాల కు చైర్మన్ లుగా నియమితులైన ఉలువ గోపి, వై వెంకటేశ్వర రెడ్డి లను తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నాడు వారిని కలసిన దేశం నాయకులు ముందుగా శాలువలు, పూలదండలతో సన్మానించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సహకార సంఘాల చైర్మన్ లను కలసిన వారిలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర తెలుగుదేశం రైతు విభాగపు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 18**

గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డు, మార్కెట్ యార్డ్ సమీపంలో కొమరోలు మండల, బొడ్డువానిపల్లె గ్రామానికి చెందిన నంద్యాల స్పెషల్ కోర్టు న్యాయమూర్తి మాదరి ఏసురత్నం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకాన్ని పర్యవేక్షించిన కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 18**

స్త్రీ శక్తి పథకాన్ని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం సోమవారం పర్యవేక్షించారు. కందుకూరు, సి ఎస్ పురం రూట్ బస్సులు ఎక్కి ప్రయాణికులతో మాట్లాడుతూ బస్సులో ప్రయాణం చేసే సమయంలో చిరునామా ఉన్న గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులను ప్రయాణికులు తమతో పాటు తెచ్చుకోవాలని, ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కండక్టర్లతో ప్రయాణికులు సహకరించాలని సూచించారు. కండక్టర్ , డ్రైవర్లతో సంభాషిస్తూ రెండు రోజులపాటు ప్రయాణికులలో అవగాహన కలిగించుట కొరకు గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని మర్యాదపూర్వకంగా చెబుతూ జిరాక్స్, డిజిటల్ రూపంలో ఉన్న గుర్తింపు కార్డులను అనుమతించాలని, ఎటువంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తాం

### ఎస్ఐ వెంకటేశ్వర నాయక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఆటోలు, జీబులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు ట్రాలీలు వంటి వాహనాలను పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వెంకటేశ్వర నాయక్ అన్నారు స్థానిక బస్టాండ్ సెంటర్లో సోమవారం తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేస్తే, ట్రాఫిక్ ను అడ్డుకుంటే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు. ప్రయాణికులు, సాధారణ ప్రజలు ఇబ్బంది పడకూడదని, అందరికీ రాకపోకలు సౌకర్యంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు గౌరవించాలన్నారు తోపుడు బండ్ల నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా కాకుండా ఖాళీగా ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు డ్రైవర్లు, వాహనదారులు సహకరించాలని , వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో మన్నేపల్లి కార్తీక్ నాయుడుకు సన్మానం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలం లోని పెద్ద రాజుపాలెం పంచాయతీ పరిధిలో గల ఎగువపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంను ఆలయ నిర్వాహకులు భక్త జన సమూహంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మన్నేపల్లి కార్తీక్ నాయుడు ను నిర్వాహకులు శాలువాతో ఆత్మీయంగా సన్మానించి సీతారామ చంద్ర స్వామి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ పెద్ద మస్తాన్

### అంత్యక్రియలకు 5000 ఆర్థిక సాయం



**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 18**

తర్లుపాడు మండలం కేతగుడిపి పంచాయతీలో అనారోగ్యంతో బేతం నాగమ్మ (60) అనే దళిత మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కార్యదర్శి డి.పెద్ద మస్తాన్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుమారుడు బేతం దేవయ్య కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. . మృతరాలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ముతురాలి కుటుంబ సభ్యులు సర్పంచ్ పెద్ద మస్తాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేత గుడికి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవకు ఈనెల 20 ఆఖరి గడువు

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 28**

అన్నదాత సుఖీభవ కి అర్హులైన రైతులందరికీ ఇప్పటి వరకు 5000 రూపాయలు జమకాని రైతులు ఈ నెల 20 వ తేదీ లోపల మీ గ్రామం లోని సంబంధిత రైతుసేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయశాఖ అధికారి కె వి. శేషా రెడ్డి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ సమస్యల పరిష్కరానికి ఈ నెల 20 ఆఖరి గడువు అన్నారు. ఈ అవకాశాన్ని అన్నదాత సుఖీభవ రాని మండలంలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# కొమరోలులో మీకోసం కార్యక్రమానికి నాలుగు అర్జీలు

### డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహణ.






**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 18**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి నాలుగు అర్జీలు అన్యాయని కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వై వెంకటయ్య తెలిపారు. కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి సెలవులో ఉన్నందువల్ల సోమవారం డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు .ఆధార్ సీడింగ్ చేయాలని కోరుతూ ఒక అర్జీ అందిందని ,తమ పొలానికి సర్వే చేయించాలని కోరుతూ మరొక రైతు అర్జీ దాఖలు చేశారని ఆయన తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ అర్జీదారుడు మరో అర్జీ దాఖలు చేశాడని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. గిద్దలూరు -వినుకొండ జాతీయ రహదారి ఏర్పాటు కు సంబంధించి గతంలో రైతుల నుంచి తీసుకున్న పొలాలలో కొందరు రైతులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, వాటిని పరిష్కరించాలని కోరుతూ హైవే నిర్మాణ సంస్థకు చెందిన అధికారులు మరో అర్జీ అందజేశారని ఆయన వివరించారు. అందిన అర్జీలను పరిశీలించి వాటి లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మీకోసం కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### *– విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు*



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 18**

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వలన విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఈమేరకు వర్షాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడకూడదని, తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకూడదని తెలిపారు. ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్త వహించాలని, వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకూడదని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకకూడదని, వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా వాటి దగ్గరకు వెళ్ల కఫుడదన్నారు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని, ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దని, విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేయరాదన్నారు. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదని, వర్షాకాలంలో ఇంటి లోపల వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దని, వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలని, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 లేదా ఎల్.యుమ్.సి 9440817491 నంబర్‌కి కాల్ చేయవలసినదిగా ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## శ్రీ నారాయణస్వామి ఆదాయము 1,87,514 రూపాయలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలం లోని మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి ఆదివారం ఆదాయం 1,87,514 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టిక్కెట్లు అమ్మకం ద్వారా 78,520/-లడ్డు అమ్మకం ద్వారా రూ 29,730/-అన్నదానము విరాళముల ద్వారా రూ: 41,232/-ఇతర విరాళముల ద్వారా 38,032 రూపాయిలు వచ్చినట్లు తెలిపారు అన్నదానము నకు విరాళంగా కాశీనాయన మండలం, ఉప్పులూరు గ్రామ వాస్తవ్యులు ముత్తుముల పీరారెడ్డి ధర్మపత్ని లక్ష్మి దేవి రూ.10,116/- అందజేసినట్లు తెలిపారు.

